TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 95 | శుక్రవారం 22-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## ఎవరు అడ్డువచ్చినా మూసి ప్రక్షాళన ఆగదు - సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: నదుల వెంట నాగరికత వర్ధిల్లాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నదులను కబళిస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుందని అన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలని ఆకాంక్షించారు. 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన కర్ణాటకకు చెందిన ఆనంద్ హైదరాబాద్ లోని చెరువులను పరిశీలిస్తున్నారు.ఈ సందర్భంగా రేవంత్ తన ఎక్స్ ఖాతాలో నేడు చెరువులను ఎట్టిపరిస్థితుల్లో శాపంగా మిగిలిపోనివ్వబోమని ట్వీట్ చేశారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఈ రెండూ కీలకమే అని తెలిపారు. మూసీ ప్రక్షాళన చేయాలని ప్రజాప్రభుత్వం ఆప్రేడీ సంకల్పం తీసుకున్నదని ఎవరూ అడ్డువచ్చినా ఇది ఆగదని అన్నారు. ఈ తరానికే కాదు తరతరాలకు మేలు చేసే నిర్ణయమని ఇది అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయానికి అండగా నిలిచే ప్రతి వ్యక్తికి.. ప్రతి వ్యవస్థకి ధన్యవాదాలు అని తెలిపారు.

# అదానినీ అరెస్టు చేయాలి

న్యూఢిల్లీ: అదానీ గ్రూపు సంస్థ ఓనర్ గౌతం అదానీపై అమెరికా కోర్టులో నేరాభియోగాలు నమోదు అయ్యాయి. న్యూయార్క్ జడ్జి తన ఆదేశాల్లో అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పందించారు. గౌతం అదానీ.. భారతీయ, అమెరికా చట్టాలను ఉల్లంఘించినట్లు స్పష్టం అవుతున్నదని రాహుల్ ఆరోపించారు. ప్రధాని మోదీ, వ్యాపారవేత్త అదానీ కలిసి ఉంటే, ఆ ఇద్దరూ ఇండియాలో క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. అదానీని తక్షణమే అరెస్టు చేయాలన్నారు.



పతిపక్ష నేతగా ఈ అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తుతాని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ చెప్పారు. అదానీ నేరాలపై జేపీసీ విచారణ జరిపించాలన్న డిమాండ్ కొనసాగుతుందన్నారు. భారత సర్కారు గౌతం అదానీకి రక్షణగా నిలుస్తోందని, ఆయన్ను అరెస్టు చేయడం కానీ విచారణ చేయడం కానీ జరగదని గ్యారెంటీ ఇస్తున్నట్లు తెలిపారు. గౌతం అదానీ ఎందుకు ఈ దేశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారని ప్రశ్నించారు. రెండు వేల కోట్ల స్కామ్‌తో పాటు ఇతర కుంభకోణాల్లో ఆయన పాత్ర ఉన్నట్లు తెలిసినా ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని అడిగారు.దేశంలోని ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారు కానీ, అదానీ మాత్రం పరారీ అవుతున్నట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ అంశాన్ని ఎన్నాళ్ల నుంచో ప్రశ్నిస్తున్నామని, కానీ గౌతం అదానీని ప్రధాని మోదీ రక్షిస్తున్నట్లు రాహుల్ తెలిపారు. ఈ స్కామ్‌లో ప్రధాని మోదీ పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపించారు.

- పతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్
- భారత, అమెరికా చట్టాలను ఉల్లంఘించారు
- లోక్‌సభలో ఈ విషయాన్ని లేవనెత్తుతాం
- ఇతర కుంభకోణాల్లోనూ అదానీ పాత్ర
- అండగా ప్రధాని మోదీ ఉంటున్నారు
- ఆయనపైనా అనుమానాలున్నాయి
- లోతైన దర్యాప్తు చేయాలన్న కాంగ్రెస్ ముఖ్యనేత
- తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలని డిమాండ్
- శీతాకాల సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్న రాహుల్ గాంధీ

## బోల్తా పడిన బస్సు ఏడుగురు దుర్మరణం



హజారీబాద్ ప్రాంతంల ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఏడుగురు మృతిచెందగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కోల్‌కతా నుంచి జారండ్ మీదుగా పాట్నా వెళుతోంది. గురువారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో హజారీబాద్ బాగ్ వద్దకు

మిగతా 2లో

## అమ్మను మరొవద్దు అమ్మ భాషను మరొవద్దు

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు
- లోక్ మంథన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వెంకయ్య నాయుడు
- శిల్పారావంలో నాలుగు రోజుల పాటు కార్యక్రమాలు
- కుటుంబ వ్యవస్థ పటిష్టతతో సంస్కృతి వికాసం



2

## కర్నూలులో హైకోర్టు బెంచ్
# అధికార వికేంద్రీకరణతోనే సమగ్రాభివృద్ధి

- రాయలసీమలోనే అవకాశాలు ఎక్కువ
- కర్నూలులో బెంచ్ ఏర్పాటుకు తీర్మానం
- ఏకసభ్య తీర్మానాన్ని ఆమోదించిన అసెంబ్లీ
- మిషన్ రాయలసీమతో సస్యశ్యామలం చేస్తాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు



వెలగపూడి :అధికార వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాల్లో సమగ్రాభివద్ధి సాధ్యమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటునకు నిర్ణయించామని, ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బుధవారం కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపామని.. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి అక్కడే ఉంటాయన్నారు. అమరావతి కూడా చాలా సార్లు చెప్పామని.. మూడు రాజధానులు అని చెప్పి మూడు ముక్కలాట ఆడారని మండిపడ్డారు. మన రాజధాని అమరావతి అని విశాఖ, కర్నూలు వాసులు కూడా ఆమోదం తెలిపారన్నారు. రాయలసీమ రాళ్ల సీమగా మారిపోతుంది అని అనుకున్నప్పుడు బచావత్ అవార్డు ప్రకారం రాయలసీమకు నీళ్లు

మిగతా 2లో

## 29న తెలంగాణ వ్యాప్తంగా దీక్షా దివస్:



హైదరాబాద్: 29న తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తాను కరీంనగర్‌లో జరిగే దీక్షా దివస్‌లో పాల్గొంటానని వెల్లడించారు. తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుందన్నారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి తెలంగాణ రాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందన్నారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు అదాని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఘాటుగా విమర్శించారు. అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదైన నేపథ్యంలో తన ఎక్స్ ఖాతాలో కెటిఆర్ నేడు ట్వీట్ చేశారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు.తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు..భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడు.. అదానితో కాంగ్రెస్ - బీజేపీ అనుబంధం.. దేశానికి అవమానం..అరిష్టంరామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీ లో అదానీ వాటా ఎంతఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు-మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అంటూ రేవంత్ ను ప్రశ్నించారు కెటిఆర్.. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. మానుకొండలో గొడవలు ఏం జరగలేదు ?-మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అంటూ నిలదీశారు. అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది రాక్షస పాలన అంటూ వేలెత్తి చూపారు కెటిఆర్ . ఖబర్దార్ రేవంత్. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది అంటూ హెచ్చరించారు.

## భూకబ్జాల కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే.. హరీష్ రావు

- ప్రజల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించి నిలదీస్తాం
- ఎక్కడ భూకబ్జాలకు పాల్పడలేం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో న్యాయబద్ధంగా భూముల సేకరించాం



జోగిపేట : భూకబ్జాల కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. గురువారం అందోల్ మండల పరిధిలోని మాసానిపల్లి గ్రామ శివారులో నూతనంగా నిర్మాణం చేపట్టిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరై విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రకాల బ్లాక్ మెయిల్ చేసినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడి నిలదీస్తుందని

మిగతా 2లో

## అఖండ భారతంలో అదానికో న్యాయం
# ఆడబిడ్డకో న్యాయమా

-మోదీని ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత
-ఆధారాలు లేకపోయినా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేశారన్న కవిత
-అదానీపై ఆధారాలు ఉన్నప్పటికీ అరెస్ట్ చేయడం లేదని ఆగ్రహం



హైదరాబాద్ : అఖండ భారతంలో అదానికో న్యాయం.. ఆడబిడ్డకో న్యాయమా అని ప్రశ్నించారు ఎమ్మెల్సీ కవిత. ప్రముఖ పారిశ్రామిక వేత్త అదానిపై అమెరికాలో కేసు నమోదైన నేపథ్యంలో ఆధారాలు లేకున్నా ఆడబిడ్డను కాబట్టి అరెస్ట్ చేయడం ఈజీ. ఆధారాలు ఉన్నా అదానీని అరెస్ట్ చేయడం మాత్రం కష్టమా అని కవిత ప్రధానిని ప్రశ్నించారు. ఎన్ని సార్లు ఆరోపణలు వచ్చినా ప్రధాని అదానీ వైపేనా అని సూటిగా ప్రశ్నించారు కవిత. జైలు నుంచి విడుదల అయ్యాక తొలిసారి కవిత ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.ఆరోపణలపై ఆడబిడ్డకో న్యాయం... అదానీకో న్యాయమా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అఖండ భారతంలో వేర్వేరు న్యాయాలు ఏమిటని ఆమె అభిప్రాయపడ్డారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
శుక్రవారం 22 నవంబర్ 2024

# వణుకుతున్న ఉత్తర తెలంగాణ



రాష్ట్రంలో చలి పంజా విసురుతోంది. ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికంగా ఉందని హైదరా బాద్ వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వెల్లడించారు. రానున్న ఐదు రోజుల పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉంటుం దని చెప్పారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తగ్గుముఖం పట్టాయన్నారు. తెల్లవారుజామున 4.30 నుంచి దట్టమైన పొగ మంచు కప్పేస్తుందన్నారు. చలి నుంచి వృద్ధులు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గోరు వెచ్చని నీళ్లు తాగడంతో పాటు ముదురు రంగు దుస్తులు ధరించాలని సూచించారు.అటు కాలుష్యం.. ఇటు పొగమంచుతో ఢిల్లీ బాటలో హైదరాబాద్ పయనిస్తోంది. కాలుష్యంతో భాగ్యనగరంలో గాలి నాణ్యత తగ్గిపోతోంది. నగ రంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 200మార్క్‌ని దాటేసింది. సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 3 రోజుల పాటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పొగమంచు, కాలుష్యంతో హైదరా బాద్‌పై స్మాగ్ పడగ విప్పింది. కాలుష్యానికి పొగమంచు తోడైతే స్మాగ్ ఏర్పడుతుందని,స్మాగ్‌లో నైట్రోజన్ డయాక్సైడ్ లాంటి హానికర రసాయ నాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రాబోయే పదేళ్లలో గ్యాస్ ఛాంబర్‌లా హైదరాబాద్ మారుతుందని అంటున్నారు. వాహనాలు, పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యంతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. చలి వల్ల పెరుగుతున్న పొగమంచుకి ఇది తోడై, నగరంలో స్మాగ్ ఏర్పడుతోంది. దీనివల్ల వైరల్ డిసీజెస్, బ్యాక్టీరియల్ ఇనెఫెక్షన్స్ వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువయ్యే ప్రమాదమూ లేక పోలేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# న్యూయార్క్ లో గౌతం అదానీపై అరెస్టు వారెంట్ జారీ!



న్యూయార్క్: 265 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,029 కోట్లు) లంచం తీసుకున్నారనే ఆరోపణలపై న్యూయార్క్ లోని గ్రాండ్ జ్యూరీ వ్యాపార దిగ్గజం, మరో ఏడుగురిపై బుధవారం అభియోగాలు మోపిన తర్వాత, గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్ అదానీలకు యునైటెడ్ స్టేట్స్ లో అరెస్ట్ వారెంట్లు జారీ చేసినట్లు రాయిటర్స్ నివేదిక (నవంబర్ 20) పేర్కొంది.న్యాయ శాఖ యొక్క క్రిమినల్ విభాగానికి డిప్యూటీ అసిస్టెంట్ అటార్నీ జనరల్ అయిన లిసా హెచ్ మిల్లర్, అదానీ, అతని సహచరులు భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇచ్చి లాభదాయకమైన సౌరశక్తి సరఫరా ఒప్పందాలను "యుఎస్ పెట్టుబడిదారుల ఖర్చుతో అవినీతి, మోసం ద్వారా" పొందేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు.బ్లాక్స్ లా డిక్షనరీ ప్రకారం 'ఇండిక్ట్ మెంట్ అంటే , దశల వారీ ప్రక్రియను అనుసరించి, నేరం మోపబడిన పార్టీపై "అభియోగపత్రం అధికారిక వ్రాతపూర్వక ఆరోపణ".గ్రాండ్ జ్యూరీ అనేది న్యాయస్థానం యొక్క అధికార పరిధిలో నివసిస్తున్న పౌరుల "ఫెయిర్ క్రాస్-సెక్షన్" నుండి యాదృచ్ఛికంగా ఎంపిక చేయబడిన వ్యక్తులతో కూడిన ప్యానెల్, ఇది కేసును విచారించవచ్చు. ఇది న్యూయార్క్ రాష్ట్రంలో గరిష్టంగా 23 మంది వ్యక్తులను కలిగి ఉంటుంది, సాక్ష్యం వినడానికి కనీసం 16 మంది న్యాయమూర్తులు హాజరు కావాలి. "న్యూయార్క్ స్టేట్‌లో, ఒక వ్యక్తిని గ్రాండ్ జ్యూరీ అభియోగాలు మోపితే తప్ప నేరం కోసం విచారణకు తీసుకురారు."చట్టపరమైన విధానపరమైన డ్రామాలు లేదా చలనచిత్రాలలో చూసే ట్రయల్ జ్యూరీలా కాకుండా, గ్రాండ్ జ్యూరీ యొక్క ఉద్దేశ్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అమాయకత్వం లేదా అపరాధాన్ని నిర్ధారించడం కాదు. ఒక వ్యక్తి "సహేతుకమైన సందేహానికి అతీతంగా" దోషి అని ట్రయల్ జ్యూరీ నిర్ధారించాలి, అయితే ఒక గ్రాండ్ జ్యూరీ తక్కువ ప్రమాణాన్ని కలిగి ఉండాలి. క్రిమినల్ ట్రయల్ ప్రాసెస్‌కి అదనపు దశగా, ట్రయల్‌ని నిర్వహించడానికి అవసరమైన సాక్ష్యం రికార్డులో ఉన్నట్లయితే గ్రాండ్ జ్యూరీ తప్పనిసరిగా నిర్ణయించాలి.గ్రాండ్ జ్యూరీ ప్రొసీడింగ్‌లు కూడా రహస్యంగా జరుగుతాయి, ట్రయల్ ప్రొసీడింగ్‌లు ప్రజలకు తెలుపరు. నేరారోపణను చేయడానికి, కేసు విచారణకు వెళ్లినప్పుడు కాకుండా, న్యాయమూర్తుల మధ్య ఏకగ్రీవ ఒప్పందం అవసరం లేదు. న్యూయార్క్ లో, కనీసం 12 మంది న్యాయమూర్తులు (సాక్ష్యం విన్న 16 నుండి 23 మందిలో) నేరారోపణను జారీ చేయాలా, వద్దా? అనే దానిపై అంగీకారం కుదరాలి. రాయిటర్స్ ప్రకారం, అరెస్టు వారెంట్లను విదేశీ చట్ట అమలు చేసే సంస్థకు అప్పగించాలని ప్రాసిక్యూటర్లు యోచిస్తున్నట్లు తెలిసింది.

# నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తించాలి










**-శిక్షణను పూర్తి చేసుకున్న 254 మంది ఎస్సీటీపీసి సివిల్ కానిస్టేబుళ్ళు**

**- అంగరంగ వైభవంగా అధికారులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన దీక్షాంత్ పరేడ్**

**- చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ విధులను నిర్వర్తించాలి**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రెండవ బెటాలియన్ కమాండెంట్**

**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21** :నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తిస్తూ పోలీసు ఉద్యోగరీత్య ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు తెలంగాణ రాష్ట్ర పి అండ్ ఎల్ ఐ జి ఎం రమేష్ . గురువారం స్థానిక పోలీసు శిక్షణ కేంద్రం నందు 9 నెలలపాటు నిరంతరంగా కఠోర శ్రమతో కూడిన శిక్షణను పూర్తి చేసుకున్న 254 స్టైఫండరి ట్రైనీ సివిల్ కానిస్టేబుల్ల దీక్షాంత పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ నందు ఆరు జిల్లాల నుండి మొత్తం 254 మంది సిబ్బంది పాల్గొన గా, అందులో రాజన్న సిరిసిల్ల 35,సూర్యాపేట 129, జగిత్యాల 34,ములుగు 16, సంగారెడ్డి 15, సైబరాబాద్ 25 వారు ఉన్నారు. శిక్షణ సివిల్ కానిస్టేబుళ్ళు 9 నెలల పాటు ఇండోర్, ఔట్డోర్ విభాగాలలో 100 శాతం ఉత్తీర్ణత తో శిక్షణను పూర్తి చేసుకున్నారు. శిక్షణ సమయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల, జైనూర్ సంఘటన, దేవీ నవరాత్రి ఉత్సవాల బందోబస్తు నిర్వహించి పోలీసు బందోబస్తు అనుభవాన్ని సాధించారు. ఈ దీక్షంత్ పరేడ్ నందు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పి అండ్ ఎల్ ఐజి ఎం రమేష్ పాల్గొనడం జరిగింది. వీరితోపాటు జిల్లా ప్రముఖులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, రెండవ బెటాలియన్ కమాండెంట్ నితిక పంత్, శిక్షణ ఐఏఎస్ అభిజ్ఞన్, జిల్లా ఉన్నతాధికారులు పోలీసు అధికారులు ముఖ్యంగా కానిస్టేబుల్ ల కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. వీరందరి సమక్షంలో దీక్షాంతపరేడ్ సంపూర్ణంగా పూర్తయింది. 9 నెలల పాటు శిక్షణను తీసుకున్న కానిస్టేబుల్ లో ఉత్తమ ప్రతిభ సాధించిన ఐదుగురు సిబ్బందికి ఇండోర్, అవుట్డోర్, బెస్ట్ ఆల్రౌండర్, పరేడ్ కమాండర్ విభాగాలలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అదేవిధంగా శిక్షణను అందించిన 50 మంది పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది, న్యాయాధికారులు సహకరించిన వారికి ముఖ్య అతిథి ద్వారా ప్రశంసా పత్రాలను అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఐజి ఎం రమేష్ మాట్లాడు తూ.. చట్టాన్ని ఉల్లంఘించకుండా రాజ్యాంగ ధర్మాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరూ విధులను నిర్వర్తించాలని తెలిపారు. పోలీసు సేవలో మీరందరూ భాగస్వామమై మీ కుటుంబ సభ్యుల ప్రోత్సాహకరంతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తాను కూడా ఒకప్పటి ఆదిలాబాద్ జిల్లా నందు శిక్షణను తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈరోజు త్రివర్ణ పతాక సాక్షిగా మీరు చేసిన ప్రమాణాన్ని, మీ జిల్లాలలో విధులను నిర్వర్తిస్తున్న సమయంలో గుర్తు చేసుకుంటూ నిష్పక్షపా తంగా, ఎలాంటి రాగద్వేషాలు లేకుండా, సమన్యాయంతో విధులను నిర్వర్తించాలని సూచించారు. పోలీసు ఉద్యో గంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమైన విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అవినీతి ఆరోపణలు లేకుండా పర్వభాలకు గురికాకుండా నీతి నిజాయితీలతో విధులను నిర్వర్తిస్తే పోలీసు ఉద్యోగంలో విజయం సాధిం చినట్లని తెలిపారు. అధికారులు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు.ఈ 9 నెలల పాటు కానిస్టేబుల్ లకు శిక్షణలో భాగంగా పోలీసు పరిపాలన డాక్యుమెంటేషన్ వ్యక్తిత్వ వికాసం శాంతి భద్రతలు ఇంటెలిజెన్స్ మరియు అంతర్గత భద్రత క్రిమినల్ చట్టం బి ఎం ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, ఫోర్ ఇన్ సిక్స్ సైన్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ అవుట్డోర్ విభాగాలలో ఫిజికల్ ట్రైనింగ్ స్క్వాడ్రిల్ ఆమ్స్ డ్రిల్ లాటిట్రిల్ డియర్ గ్యాస్ మరియు మాబ్ ఆపరేషన్ వెపన్ ట్రైనింగ్ ఫీల్డ్ క్రాఫ్ట్ ట్రాఫిక్ డ్రిల్ ఫస్ట్ ఎయిడ్ లాంటి వాటిలో శిక్షణను అందించినట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ అదనపు ఎస్పీ సి సమయ్ జాన్ రావు తెలిపారు.అవార్డు గ్రహీతలు బెస్ట్ ఇండోర్ ఆచం శ్రీకర్, రాజన్న సిరిసిల్ల జిల్లా, బెస్ట్ అవుట్డోర్ మరియు ఆల్ రౌండర్ పి భరత్ సూర్యాపేట జిల్లా, పరేడ్ కమాండర్ కె మహేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా, బెస్ట్ ఫైరర్స్ మహమ్మద్ యనూస్ మరియు దాసరి ప్రణయ్ జగిత్యాల్ జిల్లా వాసులు.ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్రం అదనపు ఎస్పీ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ సి సమయ్ జాన్ రావు, అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేందర్ రావు, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, బి సురేందర్ రెడ్డి, ప్రకాష్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ - అధికార వికేంద్రీకరణతోనే సమగ్రాభివృద్ధి

తీసుకువెళ్ళామన్నారు. తెలుగుగంగా, హంద్రీనీవా, నగరీ, గాలేరు ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించి పూర్తిచేసిందన్నారు.%రాయలసీమకు ఉన్న అవకాశాలు చాలా ఎక్కువ అని.. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ఎయిర్ పోర్టులు రాయలసీమకు దగ్గర అని తెలిపారు. ఈ అవకాశాలను ఉపయోగించుకుంటే సీమ అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. తిరుపతి, కడప, ఓర్వకల్లు, పుట్టపర్తిలలో నాలుగు ఎయిర్ పోర్టులు రాయలసీమలోనే ఉన్నాయన్నారు. రాయలసీమను ఎడ్యూకేషన్ హబ్‌గా చేయడానికి ఎంతో ముందుకు వెళ్లిందన్నారు. మిషన్ రాయలసీమలో చెప్పిన ప్రతి హామీని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిచేస్తుందని తెలిపారు. రాయలసీమలో నీటి సమస్యను ఎదుర్కొనేందుకు డ్రిప్ ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇచ్చామన్నారు. తిరుపతి హార్డ్ వేర్ హబ్‌గా తయారైతే కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులను కేంద్రం ఇస్తే.. రెండు రాయలసీమలో పెట్టామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీని పెట్టడంతో పాటు కర్నూలు నగరం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈరోజు హైకోర్టు బెంచ్‌ను కర్నూలులో పెట్టడానికి నేడు సభలో తీర్మానం చేస్తున్నామని.. సభ్యులు ఈ తీర్మానాన్ని సమర్థించాలని కోరుతున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై చేసిన తీర్మానాన్ని ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు తీర్మానాన్ని మంత్రి ఎండీఫరూక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ప్రయత్నం ఎంతో ఆనందించదగ్గ పరిణామమన్నారు. వైసీపీ వచ్చాక మూడు రాజధానులు పేరుతో కర్నూలులో న్యాయ రాజధాని అని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. రాయలసీమ వాసులను నిలువునా మోసం చేశారని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. అప్పట్లో 22మంది ఎంపీలున్నా హైకోర్టు తరలింపుకు ఎలాంటి చర్య చేయలేదన్నారు. న్యాయ రాజధాని కర్నూలు అని జగన్ అంటారని.. అదే జగన్ ఏపీ జుడిషియల్ అకాడమీని మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నట్టు జీవో ఇచ్చారని తెలిపారు. జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలి పోయారని చెప్పారు.ఏపీ అసెంబ్లీలో ఇవాళ పలు బిల్లులకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవని హెచ్చరించారు. జగన్ వంటి రాజకీయ నేతను ఇప్పటిదాకా చూడలేదని, రాజకీయ ముసుగులోని నేరస్తులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. నేరస్తుల రాజకీయ ముసుగు తొలగిస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయని, పీడీ యాక్ట్ కు కూడా మరింత పదునుపెడుతున్నామని చెప్పారు. శిక్ష కఠినంగా ఉంటేనే భయం ఉంటుందని అన్నారు. ఇసుక, బియ్యం అక్రమ రవాణా చేసినా పీడీ యాక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరించారు. ఇవాళ మళ్లీ హామీ ఇస్తున్నా... రాష్ట్రంలో శాంతిభద్రతలను అమలు చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. "ఇంత చేస్తున్నా నాకు తృప్తి లేదు. ఎందుకంటే... ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎవడో ఒకడు విపరీతమైన ధోరణితో ముందుకు వెళ్లి అరాచకాలకు పాల్పడుతున్నారు. ఏదేమైనా ఈ ప్రభుత్వానికి ఒక దృఢ సంకల్పం ఉంది. ఏపీలో లా అండ్ ఆర్డర్ కుదుటపడే వరకు మా పోరాటం ఆగదు" అంటూ చంద్రబాబు తన ప్రసంగం ముగించారు.ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. ఇప్పటికే ఈ అంశంపై కేబినెట్ ఆమోదించిందని, అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని హైకోర్టు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అన్నారు. హైకోర్ట్ బెంచ్ ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన అనంతరం చంద్రబాబు మాట్లాడారు. గత ప్రభుత్వం రాయలసీమకు చీమంత మేలు కూడా చేయలేదని విమర్శించారు. యువగళంలో ప్రకటించిన విధంగా మిషన్ రాయలసీమ హామీలను నెరవేర్చుతామని స్పష్టం చేశారు. "రాష్ట్ర సమగ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం. గతంలో చేశాం... మళ్లీ చేసి చూపిస్తాం. రాయలసీమగా ఎడారిగా మారుతుందని ఆలోచించి కృష్ణా జలాలను సీమకు తరలించాలని ఆలోచించింది ఎన్టీఆర్. ఇందులో భాగంగానే తెలుగుగంగ, హంద్రీనీవా, నగరి గాలేరు ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. వాటిని పూర్తి చేసేది కూడా ఎన్డీయేనే. నదుల అనుసంధానం చేసి, పోలవరం పూర్తి చేసి గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళితే గేమ్ ఛేంజర్ అవుతుంది. కియా పరిశ్రమను తీసుకొచ్చేందుకు ఏడాదిలోనే గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి చేశాం. కియా రాకతో అనంత జిల్లా ముఖచిత్రం మారిపోయింది. హార్టికల్చర్ అభివృద్ధి చేస్తే మహర్దశ వస్తుంది. సీమలోనూ మంచి రోడ్లు వచ్చాయంటే టీడీపీ హయాంలోనే. రాయలసీమలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం. తిరుపతిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చుతున్నాం. తిరుపతి ఐఐటీ, ఐసర్, కర్నూలులో ట్రిపుల్ ఐటీ, ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ వర్సిటీ పెట్టి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాం. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు 90 శాతం రాయితీతో డ్రిప్ సబ్సిడీ ఇచ్చాం... కానీ గత ప్రభుత్వం దాన్ని కూడా రద్దు చేసింది. మళ్లీ రాయితీతో డ్రిప్ ను రైతులకు అందిస్తాం. తిరుపతి హార్డ్ వేర్ హబ్ గా మారింది టీడీపీ హయాంలోనే. కేంద్రం రెండు ఇండస్ట్రియల్ పార్కులు ఇస్తే వాటిని కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తిలో ఏర్పాటు చేశాం. వీటి అభివృద్ధికి రూ.5 వేల కోట్లు మంజూరయ్యాయి. ఓర్వకల్లును డ్రోన్ హబ్ గా మార్చేందుకు 300 ఎకరాలు కేటాయించాం. కర్నూలను బెస్ట్ సిటీగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని వివరించారు.

## భూకబ్జాల కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే.. హరీష్ రావు

అన్నారు.రైతుల పట్టా పాస్ బుక్కులు తీసుకొని ధరణి ద్వారా రిజిస్ట్రేషన్ ఆఫీస్ కి వెళ్లి పట్టా భూమిని రైతుల దగ్గర 13ఎకరాల భూమిని కొనుగోలు చేశామే తప్ప.. ఎక్కడ కూడా ఓ గుంట గానీ, ఎకరా గానీ భూమిని కబ్జా చేయలేమన్నారు. భూకబ్జాలు చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. రైతులకు, ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా నిలదీస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేదాకా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తమ పోరాటం ఉంటుందన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన ప్రతిపక్ష హోదాలోనే ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వెంట అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, పార్టీ నాయకులు డిబి.నాగభూషణం, చాపల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## బోల్తా పడిన బస్సు ఏడుగురు దుర్మరణం

రాగానే హైవేపై రోడ్డు పక్కన ఉన్న గుంతను తప్పించబోయి, అదుపుతప్పి బోల్తా పడింది.పెద్ద శబ్దం రావడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోర్వార్ పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసుల సహాయంతో క్షతగాత్రులను బస్సు నుంచి బయటకి తీసి, స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఏడుగురు మృతిచెందగా మరో 24 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ఓ పోలీస్ అధికారి తెలిపారు. అలాగే ఘటనపై కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

# అమ్మను మరొవద్దు అమ్మ భాషను మరొవద్దు

హైదరాబాద్ %-% అమ్మ భాషకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు. పిల్లలను సున్నితంగా పెంచకుండా చిన్న తనం నుంచే కష్టం అంటే ఏంటో తెలిసేలా పెంచాలని కోరారు. హైదరాబాద్‌లోని శిల్పరామంలో ఏర్పాటు చేసిన లోక్ మంథన్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను పటిష్టంగా ఉంచుకోవాలని సూచించారు. పెద్దలను గౌరవించేలా పిల్లలను తయారు చేయాలని అన్నారు.లోక్ మంథన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనను ప్రారంభించటం తనకు ఆనందదాయకంగా ఉందని వెంకయ్య అన్నారు.. చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. నేటికీ ప్రకృతితో కలిసి జీవిస్తూ, సామాజిక ప్రధాన జీవన స్రవంతిలో మరుగు పడిన వర్గాలను, మనం నాగరికం అనుకుంటున్న సమాజానికి తిరిగి చేరువ చేసి, నేటి యువతకు నిజమైన ధర్మాన్ని తెలియజేయటమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.రాయి, రప్పు, చెట్టు, పుట్ట, గాలి, నీరు%%% ఇలా అన్నింటిలోనూ భగవంతుణ్ని చూడగలిగి వ్యవస్థమనది అని అన్నారు. సమస్త మానవాళి అభివృద్ధిని ఆకాంక్షించే వసుధైవ కుటుంబ భావన భారతీయుల సొంతమన అన్నారు. మన సంస్కృతి మీద జరిగిన దాడులతో, , మనదైన సంస్కృతిని దూరం చేసి, అనేక ప్రతికూల భావనలను మన మనసుల్లో నాటాయని వివరించారు మాజీ ఉపరాష్ట్రపతి.. ఈ జాడ్యాలను వదిలించుకుని, మూలాలను తిరిగి తెలుసుకుని, భారతీయ విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని భవిష్యత్ తరాలకు మన ధర్మాన్ని, సంస్కృతిని, సంప్రదాయాలను, భాషను మరింత చేరువ చేయాలని కోరారు. భారత సంస్కృతిని వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని చెప్పారు. ప్రకృతిని ఎదుర్కోవడం అందరి బాధ్యత అని గుర్తుచేశారు.%కాగా, ఈ కార్యక్రమం శిల్పారామంలో గురువారం నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు జరుగనుంది. 2016లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో లోకమంథన్‌ను వైభవంగా నిర్వహించారు. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో రాష్ట్రంలో నిర్వహిస్తూ వస్తోంది. ఆ రకంగా ఇది నాలుగో లోక్‌మంథన్. దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ అతిథ్యమిస్తున్నది.. రేపు జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్
## కిలో గంజాయి స్వాధీనం
## 12 మంది రిమాండ్ వీరిలో ముగ్గురు మైనర్లు

**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 21 :**జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్ల చివర్లో పల్లె ప్రకృతి వనం సమీపంలో బీహార్ కు చెందిన 12 మంది గంజాయి ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసి వారి నుండి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ధర్మపురి ఎస్ఐ గంగుల మహేష్ తెలిపారు ఆయన కథనం మేరకు.. పలువురు యువకులు నేరెళ్ల శివారులో గుమిగూడి ఉన్నారన్న సమాచారం రావడంతో తనిఖీ చేశామన్నారు. అక్కడ ఉన్నవారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా కిలో గంజాయి లభ్యమైంద న్నారు. వీరంతా స్థానికంగా ఓ రైస్ మిల్లులో కూలిపరుల కోసం 15 రోజుల క్రితం వచ్చారు గంజాయి సరఫరా కోసం బీహార్ లో పింటుకుమార్ కు ముందుగానే డబ్బులు చెల్లించి ఇక్కడికి వచ్చారు.బీహార్ నుంచి గంజాయి తీసుకువచ్చిన అతను రహస్యంగా అందజేసేందుకు నేరెళ్ల శివారు కు చేరుకోగా విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేశామని ఎస్ఐ తెలిపారు. పింటు కుమార్. రాజ్ కపూర్ పటేల్.ఆనంద్ కుమార్.దిల్వర్ కుమార్.బిషల్ కుమార్. జోత్యిష్ కుమార్. పంకజ్ కుమార్. బిట్టు పటేల్ తో పాటు ఇతర నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వీరిలో ముగ్గురు మైనర్లు ఉన్నారు.

## బాధితున్ని పరామర్శించిన సమత ఫౌండేషన్ చైర్మన్



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 21 :**టెంబర్ని గ్రామానికి చెందిన గాండ్ల నవీన్ గత కొన్ని రోజులుగా ఫిట్స్-మూర్చవ్యాధి తో బాధపడుతున్నారు.ఈ సందర్భంగా సమత ఫౌండేషన్ చైర్మన్ సమత సుదర్శన్ నవీన్ ను పరామర్శించి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకుని మెరుగైన చికిత్స కొరకు సమతా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అంది స్తామని తెలియజేయడం జరిగింది.ఈ పరామర్శలో వారితోపాటు ఫౌండేషన్ ఆర్గనైజర్ సాహెబ్ రావు , సీఈవో అనిల్ కుమార్ , పీఆర్ ఓ క్రాంతి కుమార్ , ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు యోగేష్ , గ్రామ సర్పంచ్ గంగారం నాయకులు చంద్రయ్య , వెంకటేష్ గౌడ్ , సాయన్న, మహేష్ , సాయిబాబా , లతీఫ్ , శ్రీనివాస్ ,రవితేజ ,యజ్ఞ ,జస్వంత్ ,ముత్తన్న , చిన్నయ్య ,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లో రైతులకు పత్తి ధర తగ్గిన



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 21:**బైంసా మార్కెట్లో పత్తి కొనుగోలు సజావుగా కొనసాగుతున్నాయి. గురువారం ప్రవేట్ పత్తి ధర రూ,6850, బీసీలు పత్తి ధర రూ,7521 ఉన్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు తెలిపారు నిన్నటితో పోలిస్తే ప్రైవేట్ లో రూ,50 తగ్గింది సిసి లో ధర లలో ఎలాంటి మార్పు లేదు రోజురోజుకు ధర తగ్గకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు కనీస మద్దతు ధర రూ,10 వేలు చెల్లిస్తే గిట్టుబాటు అవుతుందని రైతులు కోరుతున్నారు

## ఆఫ్ ఆదర్స్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్
## వెల్ఫేర్ అసోసియేషన్ పోస్టర్ ఆవిష్కరణ




**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 21 :**ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఆదర్స్ ఓబీసీ గ్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ 5వ తారీకు ఉదయం 11 గంటలకు జంతర్ మంతర్ లో ధర్నా అనంతరం మధ్యాహ్నం భోజనం కార్యక్రమం తర్వాత సాయంకాలం ఐదు గంటలకు స్పీకర్ హాల్ అన్నెక్స్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ న్యూఢిల్లీ లో సమావేశం నిర్వహించే సమావేశానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కూకట్ పల్లి మూసాపేట్ లోని కాంగ్రెస్ పార్టీ ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ కార్యాలయంలో, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగరావు, బీసీ ప్రిటరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించా రు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జనాభా ప్రతిపదన రిజర్వేషన్లు కల్పించాలని, 50 శాతం ఉన్న లాక్ ని ఎత్తివేయాలని, దేశవ్యాప్తంగా కులగన్న జరగాలని, బిసి రిజర్వేషన్లు అన్ని రంగాల్లో ప్రవేట్, పబ్లిక్, ఐటీ, జుడీషియల్, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్లతో ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమానికి బీసీ నాయకులు అన్ని రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో మూసాపేట్ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు అశోక్ చారి, గౌరవ అధ్యక్షులు తోట సత్యనారాయణ, బిజెపి మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు మనోహర్, సనత్ నగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే వెంకటేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఓబిసి అధ్యక్షులు తూము సంతోష్, మూసాపేట్ గౌడ సంఘ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ఆరెకటిక అధ్యక్షులు జోరాపురి అశోక్, సూర్యనారాయణ, రాజు ముదిరాజ్, పండిత్ రావు, అవినాష్, టింకు, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 21 :**ముధోల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాలనన్ని గురువారం ఎమ్మెల్యే పవర్ రామారావు పాటేల్ ప్రారంభించారు. నియోజ కవర్గంలో అన్ని సంఘాల అభివృద్ధికి కోరకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మండల అధ్యక్షుడు బిజెపి కోరి పోతున్న, మండల బిజెపి నాయకులు తదితరాలు పాల్గొన్నారు

## పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన శ్రీ రంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 21:**విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగ%శీ% ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులకు పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా వస్త్రాలు అందచేశారు. అనంతరం వ్యాసరచన, కవిత్వం, ప్రశ్నావినోదము లాంటి విభిన్నపోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేశారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ విద్యార్థి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్ననేటి బాలలే రేపటి జాతి రత్నాలని వాఖ్యానించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. సరైన పద్ధతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరవంగా ఉండి, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే శ్రీరంగం ఫౌండేషన్ తరపున పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, విశ్రాంత ప్రత్యేక మెట్రోపాలిటీ మేజిస్ట్రేట్ ఎం.ఎం.విజయ జ్యోతి, అడ్వకేట్



రజిని, రూప యాచంద్ర, సంధ్య ఆకూరి, కందగట్ల కవిత రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 500 కోట్ల విలువ చేసే ఆస్తిని కాపాడండి






## -బీజేపీ నాయకులు

**కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) నవంబర్ 21 :**కుత్బుల్లాపూర్ మండలం, పెద్ బషీర్ బాద్ గ్రామం, సర్వే నెంబర్ 25(1&2) నందు 248 ఎకరాల ప్రభుత్వ భూమి వివిధ వ్యక్తులు, నిర్మాణ సంస్థలు కబ్జా చేసుకుని, ప్లాట్లు వేసి ప్రజలకు అమ్ముకోవడం, ప్రభుత్వం మారిన కూడా ఆక్రమణలు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, పూర్తిస్థాయిలో సర్వే చేసి, ప్రభుత్వ భూమిని కాపాడి, ప్రజా అవసరాలకు వినియోగించాలని మల్కాజిగిరి ఆర్డిఓ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం, పెద్బషీర్బాద్ గ్రామం నందు సర్వేనెంబర్ 25(1&2) లో 428 ఎకరాల స్థలం కలదు, దాని నందు ప్రభుత్వ భూమిగా ప్రస్తుతం నిషేధిత జాబితాలో254 ఎకరాల స్థలము కలదు. ఈ స్థలం నందు 25/2 పోలీస్ స్టేషన్, స్కూల్ మరియు జర్నలిస్ట్ సంఘాలకు ప్రభుత్వ భూమి కేటాయింపులు చేయడం జరిగింది. మిగిలిన ప్రభుత్వ స్థలం నేషనల్ హైవే అనుకుని ఉండటం వల్ల కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారుల సహకారంతో గత పది సంవత్సరాల్లో దాదాపు 80 శాతం భూమిని కబ్జా చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిలో చిన్న చిన్న నిర్మాణాలు మరియు ఇంటి నెంబర్లు మరియు జీవో 58&59 అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్టు సమాచారం. అంతేకాకుండా మరీ విచిత్రమైన గా నేషనల్ హైవే ఆనుకొని దాదాపు 4 ఎకరాల స్థలంలో(25/1) నర్సరీ మరియు ఫామ్హౌస్ నిర్మాణాలు జరగడమే కాకుండా కనీసం అధికారులు చర్యలు తీసుకోవడానికి కూడా భయపడుతున్నారు. గతంలో రంగారెడ్డి బండ కాలనీ నందు ప్రజలకి ప్రభుత్వ భూములు నుంచి పట్టాలి ఇవ్వడం జరిగింది. కానీ మిగతా ప్రదేశాల నందు ఎలాంటి అనుమతులు గాని మరియు పట్టాల పంపిణీ జరగకుండా గత తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో స్థానిక ఎమ్మెల్యే వివేకానంద సహకారంతో దాదాపు 50 ఎకరాల పైచిలుకు ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా అక్రమ నిర్మాణాలు కూడా రావడం జరిగింది. చివరికి ప్రభుత్వ భూమిని తమ భూమిగా చెప్పుతూ ట్రాఫిక్ పోలీస్ నిర్మించిన పోలీస్ స్టేషన్ ను కూడా కూల్చివేయడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ భూములు దాదాపు 2 ఎకరాల ఆక్రమించుకొని అపర్ణ కన్స్ట్రక్షన్ వారు నిర్మాణం చేస్తున్నారా అనేది ప్రాథమిక సమాచారం. అంతేకాకుండా యాదిరెడ్డి బండ నందు (25/1) దాదాపు 5ఎకరాల ప్రభుత్వ స్థలం నందు గతంలో ప్రభుత్వం క్వారీ లీజ్ ఇవ్వడమే జరిగింది, అక్వారిని మొత్తం టిఆర్ఎస్ నాయకురాలు ఎమ్మెల్యే అండదండలతో మొత్తం పూడ్చివేసి కబ్జా చేసి చిన్న చిన్న ఫ్లాట్లుగా చేసి పేద ప్రజలకు అమ్మకం చేయడమే కాకుండా, గత టిఆర్ఎస్ ప్రభుత్వం GO 58&59 ద్వారా వందలాది ప్లాట్లు రిజిస్ట్రేషన్లు జరిగినట్టు సమాచారం, కానీ అప్పటి డిప్యూటీ కలెక్టర్ మరియు ఆఫీసర్ సర్వే నెంబర్ 25/1 పేద్ బషీర్బాద్ నందు జీవో నెంబర్ 58 59 పథకం ద్వారా ఎలాంటి రెగ్యులరైజేషన్ చేయకూడదని ఉత్తర్వులు(Lr.no .LP/1010/2021-14 , స్% 30-3-2022) ఇచ్చిన ఈ సర్వే నెంబర్లు ఏ విధంగా రెగ్యులరైజేషన్ చేసి ప్రభుత్వ పట్టాలి ఇచ్చారని కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నాం?. నిజమైన లబ్ధిదారులకి ఈ జీవో ద్వారా రెగ్యులరైజ్ చేయడానికి మేము సమర్థిస్తున్న దాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేయడాని వ్యతిరేకిస్తున్నాం. సర్వేనెంబర్ 25/1 నందు నర్సరీ రెండు ఎకరాలు, గెస్ట్ హౌస్ మరో రెండు ఎకరాలు, ఇతర నిర్మాణాలు 10 ఎకరాలు, మరియు యాదిరెడ్డి బండ నందు 5ac మరియు అపర్ణ కన్స్ట్రక్షన్ రెండెకరాలు ఆక్రమించుకొని ఆక్రమణ నిర్మాణాలు చేయడమే కాకుండా, మరికొన్ని స్థలాలు ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ చిన్న చిన్న నిర్మాణాలు చేసుకొని, ప్రభుత్వ భూమిని తమ గుప్పెట్లో పెట్టుకొని అధికారులను మేనేజ్ చేసుకుని కోర్టు కేసు వేస్తూ వాటికి సరైన కౌంటర్ రెవెన్యూ అధికారులు వేయకుండా మేనేజ్ చేస్తూ దాదాపు 500 కోట్ల విలువైన 50 ఎకరాల ప్రభుత్వము ఈరోజు కబ్జాల గురైందంటే రెవెన్యూ అధికారుల ప్రత్యక్ష పరీక్ష సహకారం మరియు స్థానికంగా గత పది సంవత్సరాలు %దీ=ూ% ఎమ్మెల్యే వివేకానంద మరియు వారి అనుచరులు అందరు కలిసి ప్రజాస్తిని కొల్లగొట్టారని సత్యం. అంతేకాకుండా జర్నలిస్టులకు 25/2 ప్రభుత్వ భూమి కేటాయించింది కానీ ఇప్పటివరకు వారికి అధికారికంగా అప్పజెప్పకపోవడం కాకుండా జర్నలిస్టుల స్థలం కూడా కబ్జాకి అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించడం సిగ్గుచేటు.కావున తక్షణమే సర్వేనెంబర్ 25/1,2 ప్రభుత్వ స్థలం 248 ఎకరాలు పూర్తిస్థాయిలో ఎడి సర్వే చేయించి సరైన అనుమతులు లేని, అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, కబ్జాదారులపై కేసు నమోదు చేయడమే కాకుండా, కోర్టు కేసు నందు సరైన కౌంటర్ నమోదు చేసి ప్రజా ఆస్తులను రక్షించి, ప్రజా అవసరాలకు వినియోగించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఏజెన్సీ గ్రామాల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థ మెరుగుపడాలి

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు అధ్యక్షనలోముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో భారత రాజ్యాంగం లో పేర్కొన్నటువంటి విద్య హక్కును అందరికీ న్యాయమైన విద్యను అందించాలన్నారు.దేశం అభివృద్ధి జరగాలంటే దానికి పునాది పాఠశాల విద్య ,కాలేజీ విద్య,విశ్వ విద్యాలయ విద్య అనేది చారిత్రిక సత్యం. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ పెద్దలు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టులకు ఇచ్చే ప్రాజెక్టుల పనుల మీద ఉన్నంత శ్రద్ధ పిల్లలకు నాణ్యత కలిగిన చదువు చెప్పించడం మీద దృష్టి పెట్టలేకపోతున్నారని మండుపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్య లేకపోవడం వల్లనే ప్రైవేటు కాన్వెంట్ స్కూళ్లలో పిల్లలను చదివించుకుంటున్నారని అన్నారు. పేద నిరుపేదలైన ఆదివాసుల పిల్లలు ఆర్థిక పరిస్థితులు బాగోలేక ఊర్లోని ప్రభుత్వ బడి చదువుకు పిల్లలను పంపించడం జరుగుతుందని అన్నారు.ఆలుబాక గ్రామపంచాయతీ ముత్తారం, కలిపాక గ్రామంలో మూడు నెలల నుండి టీచర్స్ లేక పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు ఆటపాటలతో ఫలక బలపం పట్టాల్సిన వయసులో అడవుల వెంట తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కొంతమంది తరగతి గదుల్లో సమయపాలన పాటించట్లేదని, సమయానికి బడికి రావట్లేదని మండిపడ్డారు. అలాంటప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య ఎలా వస్తుందని వాపోయారు. కొన్ని




ప్రభుత్వ బడి లో పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఇవ్వట్లేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా మెరుగైన ప్రభుత్వ బడుల విద్యా వ్యవస్థ కోసం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపి, కుర్సం ముత్తయ్య ,మీడియం పెద్ద ముత్తయ్య, కుంజా సంతోష్ మడకం ప్రసాద్,మీడియం అర్జున్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఉద్భవించిందే డీజేయు

**- డీజేయు ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వేదికగా**

**జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు**

**- ఇళ్లు, ఇళ్ల స్థలాలు సాధనే ధ్యేయంగా అడుగు ముందుకు వేస్తున్నాం**

**- జర్నలిస్టుల హక్కుల సాధనకు ప్రత్యేక ఉద్యమం**

**- డిజేయు జాతీయ కన్వీనర్ బి. లక్ష్మీనర్సింహా**

**భద్రాద్రి కొత్తగూడెం ( మన వెలుగు ) నవంబర్ 21 :**జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి డీజేయు యూనియన్ కృషి చేస్తుందని సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం టిఎస్ యూటిఎఫ్ కార్యాలయంలో సీమకుర్తి రామకృష్ణ అధ్యక్షతన కో-ఆర్డినేటర్స్ చెంగపోగు సైదులు, అఫ్జల్ పఠాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్(డిజేయు) జాతీయ కన్వీనర్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతు జర్నలిస్టుల నైపుణ్యతను వెలికి తీసేందుకు డీజేయు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేదికగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా అడుగు ముందుకు వేస్తున్నామన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేసేందుకు డీజేయు సిద్ధంగా ఉందన్నారు. గతంలో జర్నలిస్టుల కోసం పనిచేసిన యూనియన్లు కాలయాపన చేస్తూ సంక్షేమాన్ని వీడిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల కోసం డీజే యు ఉద్భవించింది అన్నారు. జర్నలిస్టులకు అవసరమైన ఇల్లు ఇళ్ల స్థలాలు సాధించేందుకు అర్హతలు బట్టి అక్రిడేషన్ కార్డుల మంజూరు, ప్రత్యేక శిక్షణ తరగతులు, తదితరవి ప్రణాళిక బద్ధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డీజే యు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామ న్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి పని చేసే యూనియన్లను నమ్ముకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరి స్వలాభం కోసమో స్వార్థం కోసమో డీజే యు



ఏర్పాటు జరగలేదని దేశవ్యాప్తంగా జర్నలిజం లో ఎంతో అనుభవం ఉన్న మేధావుల రూపకల్పనే డీజేయు అన్నారు. ప్రధానంగా దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడిని ఎదుర్కొనేందుకు చట్టపరిధిలో పోరాడి ప్రత్యేక చట్టం తెచ్చేందుకు డీజేయు కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. యూనియన్ లో సభ్యత్వం ఉన్న పాత్రికేయులు ఆకస్మికంగా మరణిస్తే యూనియన్ నుండి 50 వేల రూపాయలను కుటుంబానికి అందివ్వడం జరుగుతుందని , ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో అంగవైకల్యం చెందిన జర్నలిస్టులకు ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను సహాయం చేస్తుందని, ఆడపిల్ల కళ్యాణ నిమిత్తం 2 లక్షల రూపాయలను డిజెయు యూనియన్ అందిస్తుందని, డిజెయు యూనియన్ నుండి 15 లక్షల హెల్త్ భీమా అందివ్వడం జరుగుతుందన్నారు. సభ్యులకు అన్ని వేళలా యూనియన్ నాయకులు అందుబాటులో ఉంటు వృత్తిపరమైన సహాయ సహకారలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, మౌలాలి, లక్ష్మణ్ రావు, కృష్ణ, వెంకట్, వినోద్, సతీష్, హనుమంత్, శివ రామకృష్ణ, కవటం శ్రీనివాస్, ఉమాకాంత్, సురేష్, కంచు శ్రీనివాస్, ప్రసాద్, సురేందర్, అజ్మత్, ఇమాన్యూల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయండి

## - డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో

## రెండు తెలుగు రాష్ట్రాల సెమినార్



**ములుగు ప్రతినిధి. ( మన వెలుగు ) నవంబర్ 21**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద గురువారం ఆదివాసి సంఘాల ఆధ్వర్యం లో సమావేశంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందా లింగయ్య దొర గిరిజన అభ్యుదయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ..ఆదివాసి హక్కుల కోసం చట్టాల కోసం 1974 లో ఏర్పడిన జాతీయ ఆదివాసి గిరిజ న సంఘం గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను డిసెంబర్ 26,27, 28 తేదీల్లో భద్రాచలంలో నిర్వహించనునట్లు ఆదివాసి సంఘాల జేఏసీ వెంకటాపురం మండల కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో విలేఖరులో సమావేశంలో స్పష్టం చేయడం జరిగింది.గిరిజన అభ్యదయ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం పోరాటాల, ఉద్యమాల ఫలితంగా ఆదివాసి హక్కులు, చట్టాలు ప్రజల్లో చైతన్య%శీ% ఏర్పడ్డాయని దాని ఫలితంగానే జీవో 3 ద్వారా వేలాది మంది ఉద్యోగాలు పొందారని, అదే విధంగా అటవి హక్కుల చట్టం చట్టం 2006, పిసా చట్టం ద్వారా ఆదివాసులు లబ్ధి పొందారని ప్రభుత్వం రాబోయే రోజుల్లో ఆదివాసులు మెరుగైన అభి వృద్ధి కోసం తోడ్పాలని కోరారు.ఈ సందర్భంగా డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో భద్రాచలంలో జరుగు సెమినార్లు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, ఆదివా సి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ దొర, జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర, డివిజన్ నాయకులు మడి నాగ శంకర్, జిల్లా నాయకులు కొమరం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిచిన అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడు

## - తెలంగాణ ఉద్యమకారుడు మనీష్



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 21 :**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలలో జోష్ నింపారు. వాటిని తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీ లను తిట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజకీయ ప్రస్థానం ఉండే మొదలై కౌన్సిలర్ నుండి వైస్ చైర్మన్ గా పదవులు చేపట్టేసి డివిజన్ ను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను పిలిస్తే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపో తున్నారని ,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమైన పని అని మనీశ్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం 365 రోజులు టెంట్ వేసుకొని దీక్షలు చేసిన శంబిపూర్ రాజు కేసీఆర్ తో పాటుగా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన ఉద్యమకారుడిని తక్కువ చేసి మాట్లాడితే ఉద్యమకారులు ఊరుకోబోరని హెచ్చరించారు. అరికెపూడి గాంధీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నా కాంగ్రెస్ ఎమ్మెల్యే నా కచ్చితంగా ప్రజలకు తేల్చి చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుడు మనీష్ అన్నారు.

# ఈనెల 23, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

## - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**ఈనెల 23, 24 తేదీల్లో ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించ వచ్చునని తెలిపారు. %వవ జశీవతీం.వఎఱ.స్త్రశీజ.అఅ% ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 2025 జనవరి నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాం గులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్క రిస్తారని అన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఇందిరా భవన్ లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**ఇందిరా భవన్ లో ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మత్స్యకారులతో కలిసి కేక్ కట్ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డికి చేపలు ప్రధానం చేసిన మత్స్య కారులు.ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యా ల మత్స్య కారులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మత్స్యకారుల వల, చేప లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు.కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..చేప పౌష్టిక ఆహారంగా ఆరోగ్యం చేకూర్చుతుందని,చేప నాకు ఇష్టమైన ఆహారమని,చేపల వృత్తిని ప్రోత్సహించేలా చెరువులు, కుంటల పై చేపలు పట్టే అధికారం ఆ గ్రామ మత్స్యకారులకు అధికారం కల్పించినామని,చెరువులో నీరు ఉన్నంతకాలం మత్స్య కారుల సహకార సంఘానికి మాత్రమే అధికారం ఉంటుం దని,సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంటలు పునరుద్ధ రించాలని ఆలోచన తో హైడ్ర తెరపైకి తీసుకు వచ్చారు. అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు చెరువులు పునరుద్ధరించడం. చెరువులను రెవెన్యూ అధికారులు సంరక్షించాలి.బఫర్ జోన్లో నిర్మించిన అక్రమ నిర్మాణమే అవుతుంది.చెరువులు మురికి నీరు నిల్వ చేసేందుకు కాదు.రైతులకు సాగు నీరు అందించేందుకు, మత్స్య కారులకు చేపల వృత్తి ప్రోత్సహించేందుకు.మూసి నది పరీవాహక నివాసితులకు పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత.మూసి నది పునరుజ్జీవం చేయడంలో చెక్ డ్యాం నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలి.కుల వృత్తులకు పరిరక్షించుకుంటూ, విద్యా అవకాశాలు కల్పించాలి.కుల గణనలో జనాభా కు అనుగుణంగా సంక్షే మ పథకాలు అందించవచ్చు.అన్ని రాజకీయ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ తల్లి లాంటిది.ప్రాజెక్టులను జవహర్లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలు గా అభివర్ణించారు అని గుర్తు చేశారు.ఇందిరా గాంధీ భారతదేశ సమగ్రత కోసం ప్రాణాలు త్యాగం చేశారు.చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం పాటుపడ్డారు.చెరువులు, కుంటలు పై మత్స్య కారులకు ఇందిరా గాంధీ హక్కులు కల్పించింది. నాలుగు దశాబ్దాలుగా మత్స్య కరులతో అనుభందం ఉంది.ధర్మ సముద్రంలో చేపలు పెంచేందుకు మత్స్య కారులకు హక్కులు కల్పించిన అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.దేశంలో ఎక్కడా లేనప్పుడు జగిత్యాల లో చేపల మార్కెట్ ఏర్పాటు చేసిన.చింతకుంట చెరువులో ఎకరం పన్నెండు గుంటల భూమి ఇచ్చినఅండగా నిలిచిన. దళితులు ఉన్నచోట ప్రభుత్వ భూములు ఉన్న చోట హక్కులు కల్పించిన.ఏ హోదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షించడం నా బాధ్యత అని అన్నారు.చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువులు కుంటలు శుద్ధి చేసేవిధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

# మత్స్యకారుల జీవితాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయాలి

## - ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవ వేడుకలో సంద రంగస్వామి



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 21 :**ప్రపంచ మత్స్య పారిశ్రామిక దినోత్సవం పురస్కరించుకుని కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మత్స్యకర భవనం ముందు సంఘం అధ్యక్షులు సంద రంగస్వామి జెండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాలను 'అభివృద్ధి' చేసే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక, మౌలిక సదుపాయాలు వంటి సమస్యలై పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. మత్స్యకా రులకు ఉచితంగా చేపల పంపిణీ సబ్సిడీతో పాటు మరిన్ని వాహనాలు వచ్చేందుకు పనిచేదమన్నారు. సంఘం సభ్యులు నాయకులు ఐక్యంగా ఉండి రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా సంఘం అభివృద్ధి, మత్స్య కారుల సంక్షేమానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను గూర్చి వివరిం చారు. అంతేకాకుండా మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ మత్స్యకారుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్స్యకారుల జెండా ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సందరంగ స్వామి , సంద మన్యం కొండ , ధన్వాడ పెద్దమన్నెం , అమ్మ పల్లె పెద్ద రాములు , మందడి సుదర్శన్ , మందడి జగ్గన్న , మందడి బలరాం , నందిమల్ల నాగన్న , నందిమల్ల దస్తగిరి , దాసరి ఆంజనేయులు , సంద వెంకటేష్ , దారమోని రాములు , సంద రంగన్న, వివిధ గ్రామాల మత్స్యకార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులందరికీ మంచి రోజులే

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి ( మనవెలుగు ) నవంబర్ 21 :**కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మత్స్యకారులందరికీ మంచి రోజులు వచ్చాయని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలను బిసి డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ లోనికి మార్చడం జరుగుతుందన్నారు. చేపల వేట చేసుకునే మత్స్యకారులందరికీ చెరువులపై పూర్తి హక్కులు కల్పించడం, ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయడం లాంటి అనేక కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని మత్స్యకారులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంచి రోజులు రానున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘాల సభ్యులకు మత్స్యకారులకు మహిళలకు మత్స్యకార యువకులకు ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజే శారు.

# రోడ్డు నిధులు మంజూరైన పత్రాన్ని అందజేత



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 21 :**భైంసా పట్టణం లోని గడ్డన్న కక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సుమారు 2 కోట్ల 40 లక్షల రూపాయల పంచాయతీరాజ్ రోడ్డు పనుల ప్రొసీడింగ్ కాపీని లోకేశ్వరం మండల లోని పలు గ్రామస్తులకు అందజేయడం జరిగింది. ఎంపీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఇన్చార్జి మంత్రి సీతక్క వచ్చినప్పుడు వీటి గురించి తెలపడం జరిగింది. వెంటనే వివరాలు అన్నీ తెప్పించుకునే నిధులు మంజూరు చేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పిఏసి ఎస్ చైర్మన్ రత్నాకర్ రావు మాజీ ఎంపీపీ భోజన్న, సర్పంచులు ముత్త గౌడ్ , రమణ రెడ్డి, నరేష్, ఎంపిటిసి సాయిరెడ్డి,నాయకులు రాజు మండల యువ నాయకులు ప్యాట సుధాకర్ ఉన్నారు.

# మత్స్య సహకార సంఘం చైర్మన్ ను కలిసిన సంఘ అధ్యక్షుడు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21** రాష్ట్ర మత్స్య సహకార శాఖ కార్యాలయం నందు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార శాఖ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ను ములుగు జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు కంబాల రవి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, మత్స్యకారులకు అందరికీ ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆశ్రమ పాఠశాలలో వైద్య పరీక్షలు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి విద్యార్థులు అనారోగ్యానికి గురికావడంతో గురువారం ఎంసిఎచ్ డాక్టర్ గిరి బృందం విద్యార్థులకు వైద్య పరీక్ష లు నిర్వహించారు. అనంతరం డాక్టర్ గిరి మాట్లాడుతూ... ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల చాలా మంది అనారో గ్యానికి గురవుతున్నారని, చాలా మంది జ్వరం, దగ్గు, జలుబుతో ఆస్పత్రికి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మంకిడి రాజశేఖర్, పోదెం కృష్ణ ప్రసాద్,కోటయ్య ఏఎన్ఎం కల్పన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :** డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా నమోదును ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతా యుతంగా పక్కగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో గల భవనంలో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ తీరును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఎంట్రీ నమోదుకు లాగిన్ ఇవ్వడం జరిగినదని, డేటా ఎంట్రీ బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు గా 100 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరించారని సర్వే వేగవంతంగా పూర్తి జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపిఓ రహీం, ఈడి ఎం దేవేందర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలపల్లిలో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం



**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 21 :**జగిత్యాల జిల్లాలో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం అయ్యింది. వివరాల్లోకి వెళితే..జగిత్యాల మండలంలోని బాలపల్లి గ్రామానికి చెందిన బెతూ తిరుపతి రెడ్డి కొద్దీ రోజుల క్రితం ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనం కొన్నాడు. కాగా గురువారం ఎప్పటి లాగనే ఛార్జింగ్ పెట్టి తిరుపతి రెడ్డి పొలానికి వెళ్ళాడు. ఒక్కసారిగా ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనం నుండి మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారూ. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అర్పివేశారు. ఈ ఘటనలో ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనం పూర్తిగా దగ్ధం కాగా. ఇంటికి నిప్పంటుకొని తలుపులు కూడా కాలిపోయాయి.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**జగిత్యాల పట్టణ గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యేకు చేపలు అందజేసిన గంగ పుత్ర సంఘం సభ్యులు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగపుత్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అలాగే ప్రజలు మాంసం విషయంలో చేపలు ప్రధానంగా తీసుకోవాలని విటమిన్లు పుష్కలంగా ఉన్నటువంటి చేపలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని గురువారం అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఆయ న ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ అధ్యక్షులు సముద్రాల తిరుపతి, జగిత్యాల వాణి నగర్ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు(జగిత్యాల జిల్లా డి.ఎఫ్.సీ.ఎస్ చైర్మన్, పల్లికొండ ప్రవీణ్, చైర్మన్ ఆర్ముల పవన్ ఉపాధ్య క్షులు బద్దెల గంగ రాజ్యం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆర్ముల ఉమేందర్ చిట్యాల నారాయణ శ్రీనివాస్ పల్లికొండ రవి వర్మ కోండ్రు ప్రమోద్ వెలగటూర్ ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు గుమ్మల వెంకటేష్, సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 21 :**రాంపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. బంధన్ గ్రామానికి చెందిన నందన్ గ్రామానికి చెందిన ఉన్న స్వామి (48) పనులు ముగించు కొని బైక్ పై ఇంటికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రాంపూర్ గ్రామానికి 61వ జాతీయ రహదారి పై నిర్మల్ నుంచి భైంసా వెళ్తున్న కదం దీపక్ బైక్ తో వెనుక నుంచి టీ కొనడంతో సందీప్ కు తీవ్రగాయాలు కాగా, స్వామికి స్వల్ప గాయాలై నట్లు స్థానికులు తెలిపారు వెంటనే అతడికి ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా ప్రపంచ మత్సకారుల దినోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన

## బిఆర్ఎస్ అధికార ప్రతినిధి



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 21 :** సామాజిక కార్యకర్త నగనమోని.మన్నెం ఆధ్వర్యములో రాజీవ్ చౌక్ వద్ద ప్రేమ్ టైలర్ షాపు నందు ఘనంగా జరిగాయి.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాకిటి శ్రీధర్ మత్సకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారులకు తెలుగు జాతికి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రములోని మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారిని బిసిడి గ్రూప్ నుండీ బిసిఏ జాబితాలోకి చేర్చాలని అదేవిధంగా వారి వాట ప్రకారం చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ముదిరాజ్(తెలుగు) సోద రులు సమాజ సేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాగనమోని మన్నెం చిరు వృత్తి చేస్తూ పేదరికంలో ఉన్న సుదీర్ఘ కాలము నుండి సమాజ సేవలో ఉన్నారని, సమాజములో ఉన్న రుగ్మతల,మూఢనమ్మకాల పట్ల ప్రజలలో అవగాహన పరుస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని,అదే విధంగా రోడ్ ప్రమాదాలు నివారించడానికి సొంత ఖర్చులతో హెల్మెట్లు పంచి ఆదర్శంగా నిలుస్తూ ఇతరులకు స్ఫూర్తి కలిగిస్తున్నందుకు మన్నెంను సన్మానిం చి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరా జు,రాయినిపేట.శ్రీను,గంధం.నాగరాజు కురుమయ్య లక్ష్మయ్య కొండన్నా బాలెమియ్య , నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభిమానానికి అవధుల్లేవు

## అనడానికి ఆటో వాలా నిదర్శనం



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 21 :**తమ కుటుంబానికి ఆదెర్వైన ఆటోపై తనకు ధైర్యాన్నిచ్చే నాయకుడి ఫోటోను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగడం చూపర్లను ఆకట్టుకుంటుంది. వనపర్తి నియోజక వర్గం పెబ్బేర్ మండలానికి చెందిన మోహన్ అనే యువకు డు ఆటో నడుపుకుంటూ హైదరాబాదులో జీవనం సాగిస్తు న్నాడు ఇంటి క్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఫోటోను ఆటో వెనకాల అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. గురువారం యూసఫ్ గూడాలో వెళ్లే క్రమంలో ఆటోపై వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫోటో కనిపించ డంతో కొందరు యువకులు ఆ దృశ్యాన్ని ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ వరల్ చేశారు.దాంతో ఆ యువకుడికి తన నియోజకవర్గ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానానికి నెటిజన్లు ఫిదా అయ్యి ఆ యువకుడిని అభినందించారు.

# వరకట్న హత్యలను, వేధింపులను అరికట్టాలి





**- పోగుల లత హత్యపై సమగ్ర విచారణ చేపట్టండి**

**- దోషులకు శిక్ష పడేలా చేసి - చిన్నారి బాబుకు న్యాయం చేయండి**

**- నిర్మల్ జిల్లా ఎస్పీ కి విజ్ఞప్తి చేసిన పోగుల**

**లత కుటుంబీకులు, ప్రజా సంఘాలు**

**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 21 :**ఈ సమాజంలో జరుగుతున్న వరకట్న హత్యలను, వేధింపులను అరికట్టాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలకు లత కుటుంబీకులు, మహిళా, ప్రజా, హక్కుల సంఘాల నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లికి చెందిన పోగుల (సంద) లత నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజిపేట లో ఈనెల 8న హత్య జరిగిన సంగతి తెలిసిందే.. ఈ హత్యపై సమగ్ర విచారణ చేపట్టి, దోషులకు చట్టపరంగా శిక్ష పడేలా చేసి – లత కొడుకు అయిన 18 నెలల చిన్నారి బాబు కు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తో పాటు డిఎస్పీ ఎ.గంగారెడ్డి లకు వేర్వేరుగా ప్రత్యేక వినతి పత్రాలు అందజేశారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట లో ఈ నెల 8న జరిగిన అదనపు వరకట్న వేధింపుల హత్యలో మరణించిన పోగుల లత కేసు పట్ల పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి చట్ట పరంగా సరైన న్యాయం చేయాలని వారు జిల్లా ఎస్పీని కోరారు. పోగుల లత వివాహం జరిగిన నుండి హత్య జరిగిన రోజు వరకు చోటు చేసుకున్న సంఘటనలు, అదనపు వరకట్న వేధింపులు, లత హత్య పై గల అనుమానాలను, ఇతరత్రా విషయాలను ఆ వినతి పత్రాల ద్వారా జిల్లా ఎస్పీ కి వివరించారు. ఇలాంటి వరకట్న హత్యలు, వేధింపులు, బాల్య వివాహాలు, మహిళలపై అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా చూడాలని పోగుల లత న్యాయ పోరాట కమిటి ఎస్పీ డా.జానకి షర్మిల ను కోరారు. లత హత్యనే ఈ రాష్ట్రంలో చివరి హత్య కావాలని, ఇక ముందు ఇలాంటివి రాష్ట్ర వ్యాప్తంగా మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ.. నేను కూడా సాటి మహిళనే అని ఇలాంటి దుర్మార్గపు చర్యలను తిప్పి కొట్టే బాధ్యత మాపై ఉందని అన్నారని, ఈ కేసు విషయంలో ఈకేసు విషయంలో ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దని జిల్లా ఎస్పీ తెలిపారని అన్నారు. ఒక మహిళ గా ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టి సమాజానికి నా వంతు సేవ చేయాలనే తపనతోనే ఉద్యోగంలో చేరానని జిల్లా ఎస్పీ తెలుపడం మాకు గర్వంగా ఉందని మహిళా సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా ఎస్పీని కలిసిన వారిలో పోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్ అయిన ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ, కో– కన్వీనర్లు గా ఉన్న చైతన్య మహిళా సంఘం రాష్ట్ర నాయకురాల్లు కే.శ్రీదేవి, ఒటారికారి శ్రీదేవి, సుశీల, పోగుల మల్లేశ్వరి, జల, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముని మడుగుల మల్లన్న, మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, భారత నాస్తిక సమాజం ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కన్వీనర్ బొమ్మేన రాజ్ కుమార్, ఖానాపూర్ బానాస, ప్రజా సంఘాల నాయకులు బొమ్మేన రాకేష్, రజక ఉద్యోగుల సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డా. యం.గజ్జారాం, నిర్మల్ జిల్లా సామాజిక కార్యకర్త బాల్నేని అజయ్, విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజా సంఘాల నాయకులు పుట్ట రాజన్న, తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటి రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు, జగిత్యాల జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం రాజ మల్లయ్య, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ళ బాపు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, పోగుల తిరుపతి, ఓరగంటి రమేష్, రంగు మల్లేష్, కానగంటీ నర్సయ్య, పోగుల శ్రీను, తంగెళ్ళ చంద్ర మౌళి, వొడ్నాల రాజేశం, వొడ్నాల శంకర్, సాతల్ల రమేష్, కాసారపు గణేష్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై త్వరలో రాష్ట్రవ్యాప్త ఆందోళన



**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 21 :**జర్నలిస్టుల పక్షాన నిలిచిన ఏకైక జర్నలిస్టుల సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. ట్రేడ్ యూనియన్ గా కార్మిక శాఖలో నమోదై ప్రభుత్వ గుర్తింపు పొందిన టీడబ్ల్యూజేఎఫ్ లో సభ్యులు గా చేరే జర్నలిస్టులకు సంఘం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, యూనియన్ లో చిన్న, పెద్ద భేదం లేకుండా, ప్రతి జర్నలి స్టుకు సభ్యత్వం, సమానత్వం కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా హెల్త్ కార్డులు, అర్హులైన వారికి అక్రెడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు ఫెడరేషన్ కృషి చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ పోరాటం చేస్తుందని, జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో ఇళ్ల స్థలాల సాధనకు పోరాటం చేయడానికి ఫెడరేషన్ సిద్ధమ వుతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జర్నలి స్టులకు తీరని అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అలాగే జరిగితే పోరాటం చేయక తప్పదని అన్నారు.

అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు త్వరలో పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున జరిపేందుకు సన్న ద్ధమవ్వాలని, అదేవిధంగా రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టు లు ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుని తమ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపు నిచ్చారు. మేడ్చల్–మల్కాజి గిరి జిల్లాలో ఫెడరేషన్ బలంగా ఉందని, త్వరలో అన్ని నియోజకవర్గాల్లో మహాసభలు పూర్తి చేసి జిల్లా మహా సభను విజయవంతంగా జరపాలని కోరారు. సీనియర్ జర్నలిస్టు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు పద్మారెడ్డి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, కుత్బుల్లాపూర్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డమీది అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమం పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఆదిలాబాద్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 21 :**జిల్లా పాలనాధికారి రాజర్షి షా నేతృత్వం లో నిర్వహిస్తున్న ఆరోగ్య పాఠశాల కార్యక్రమం సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, స్టూడెంట్ చాంపియన్ లతో సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 18 మండలా ల నుండి ఒక్కొక్క మండలం నుండి ప్రధానోపాధ్యాయులు, స్టూడెంట్ చాంపియన్ , మలేరియా అధికారి శ్రీధర్, %ఎషీ% సబిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం జిల్లాలో 14 నవంబర్ 2024 నుండి కొనసాగుతుంది వారము రోజులు ముగిసిన సందర్భంగా ఈ కార్యక్రమం పై గల అభిప్రాయాలను ప్రతి మండలం నుండి ఒక పాఠశాల విద్యార్థి ఆ పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయుడు , మండల విద్యాధికారి హాజరై వారు గత వారంలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమాలను వివరించారు. వాటి నుండి విద్యార్థులకు కలిగిన లాభా లు , పిల్లలలో కలిగిన మార్పులు అందరితో పంచుకు న్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పిల్లలు సొంతంగా పరిశుభ్ర త అలవాట్లను అలవర్చుకోవడం మంచి శుభ పరిమణా మన్నారు. ఈ కార్యక్రమాన్ని సహా పాఠ్యాంశాలలో భాగంగా చిరకాలం ఉండి పోయేలా చూడాలని , మరొక విద్యార్థి తెలియకుండానే ఒత్తిడికి గురై ఇప్పుడు తెలిసిన తర్వాత ఒత్తిడికి లోను కాకుండా క్రమ క్రమశిక్షణతో కూడిన జీవనం కొనసాగిస్తే ఒత్తిడికి లోను కామని అది ఇప్పుడు మాలో క్రమశిక్షణ పెంపొందించిందని, అలాగే పిల్లలలో తంబాకు అలవాటు ఎక్కువగా ఉండేది అది ఇప్పుడు చాలా మటుకు తగ్గింది అని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన, క్రమశిక్షణ సంతులిత ఆహారము ఉన్నత విలువలతో కూడిన జీవనం మొదలగు విషయాల వల్ల మార్పు కలిగింది మెరుగైన జీవనం కోరుకుంటు న్నారని, మరొక పాఠశాలలో విద్యార్థులు గుటుక తినే అలవాటు ను మేము తినము అని వారంతట వారు వచ్చి ప్రేయర్ లో ప్రతిజ్ఞ చేయడం జరిగిందనీ, ఇది వారిలో కలిగిన గొప్ప మార్పు అని కార్యక్రమం వల్లే అని విద్యార్థులు, ఉపాద్యాయులు ఈ కార్యక్రమం పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## మీరు రోజూ తాగే టీలో వీటిని కలిపి తాగండి.. ఎంతో మేలు చేస్తాయి..!

రోజూ ఉదయాన్నే చాలా మందికి టీ తాగడం అలవాటు ఉంటుంది. ఉదయాన్నే చల్లని వాతావరణంలో వేడిగా గొంతులోకి టీ వెళ్తుంటే వచ్చే మజాయే వేరు. చాలా మంది ఉదయం బెడ్ టీతోనే తమ రోజును ప్రారంభిస్తుంటారు. చాయ్ లవర్స్ చాలా మందే ఉంటారు. వీరు రోజుకు ఐదారు కప్పులను అలవోకగా తాగుతుంటారు. అయితే టీని తయారు చేసేటప్పుడు అందులో ఈ పదార్థాలను కలిపి అనంతరం తయారయ్యే టీని తాగితే ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. టీ తయారీలో ఈ ఆహారాలను ఉపయోగించడం వల్ల టీని తాగితే ఇంకా ఎక్కువ లాభం ఉంటుంది. ఇక ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.మీరు తయారు చేసే టీలో అల్లం కలిపి వాడండి. అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు కూడా అల్లంలో ఉంటాయి. ఈ క్రమంలోనే అల్లం కలిపిన చాయ్ని తాగితే జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. గొంతు సమస్యలు తగ్గుతాయి. గొంతులో నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో ఈ సీజన్లో వచ్చే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

టీ తయారు చేసేటప్పుడు అందులో కొన్ని యాలకులను కలిపి టీ తయారు చేయండి. ఈ టీలో ఎన్నో ఎసెన్షియల్స్ ఉంటాయి. యాలకుల్లో ఎన్నో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా యాలకుల్లో ఉండే రైబోఫ్లేవిన్, నియాసిన్లతో నోటి సమస్యలు తగ్గుతాయి. నోట్లో పుండ్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ టీ చక్కని వాసనను కలిగి ఉండడమే కాదు జీర్ణశక్తిని సైతం పెంచుతుంది. అలాగే అసిడిటీని కూడా తగ్గిస్తుంది.

టీ తయారు చేసే సమయంలో అందులో దాల్చిన చెక్కను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. దాల్చిన చెక్కలో సినమాల్డిహైడ్, యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయి. డయాబెటిస్ను అదుపులో ఉంచుతాయి. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. మీరు తయారు చేసే టీ లో తులసి ఆకులను వేసి కూడా టీ పెట్టుకోవచ్చు. తులసి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఈ ఆకుల్లో విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటుంది. తులసి ఆకులు వేసి తయారు చేసిన టీని తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది.